ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 25.02.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రెండు రోజుల బయో ఏషియా 2025 సదస్సు ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రాన్ని బయో సైన్సెస్, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాలలో పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. నాగర్ కర్నూల్ జిల్లాలో SLBC సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ, నౌకాదళం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాల ఉమ్మడి బృందం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తోంది.
3. రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రచార పర్వం ఈ రోజు సాయంత్రం ముగుస్తుంది.
4. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో ఈ రోజు నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

--------------------

**BioAsia2025:**

రెండు రోజుల పాటు నిర్వహించే బయో ఏషియా 2025 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని HICCలో ఈ ఉదయం ప్రారంభించారు. ఈ

సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాష్ట్రాన్ని బయో సైన్సెస్, బయో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాలలో పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈ రంగాల్లో పెట్టుబడుల కోసం ప్రభుత్వం తరఫున అన్నివిధాల సహాయ సహకారాలను అందించనున్నట్లు హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన పలు చర్యలను ప్రతినిధులకు వివరించారు.

**(Soundbyte- CM)**

అంతకు ముందు, ఆస్ట్రేలియాలోని క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జీనెట్ యాంగ్ మాట్లాడుతూ.. తెలంగాణ, క్వీన్స్ లాండ్ రాష్ట్రాల మధ్య జీవ శాస్త్ర రంగ సహకారాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఇరుపక్షాలూ చర్యలు చేపడతాయన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ వాక్సినల్లో 40 శాతం, జెనెరిక్ ఔషధాల్లో 20 శాతం రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. ప్రపంచ టాలెంట్ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విజన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ దిశగా నిర్ణయాత్మక చర్యలను ప్రభుత్వం చేబడుతోందని పేర్కొన్నారు. జీవ శాస్త్ర రంగాల్లో అందించిన జీవిత కాల సేవలకు గాను ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని సింగపూర్‌కు చెందిన ప్రొ. పాట్రిక్ టాన్ కు ముఖ్యమంత్రి ప్రదానం చేశారు.

**MSL**

-----------------------------

**SLBC**

నాగర్ కర్నూల్ జిల్లాలో SLBC సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ, నౌకాదళం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళాలు ఉమ్మడి బృందంగా ఏర్పడి

సహాయక చర్యలు ముమ్మరం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో సొరంగంలో చిక్కుకున్న ఇంజినీర్లు, కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సైన్యం, నౌకాదళం సహా ఇతర సహాయక బృందాలు అహర్నిశలు శ్రమిస్తున్నాయి. సొరంగంలో పెరుగుతున్న బురద ప్రవాహంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. పైకప్పు పూర్తిగా విరిగిపడటంతో డ్రిల్లింగ్ చేసే టన్నెల్ బోరింగ్ మెషీన్ భాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. టన్నెల్ బోరింగ్ మెషిన్‌ను తొలగిస్తే పైకప్పు మరింత కూలే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో అక్కడి పరిస్థితులను అంచనా వేసేందుకు ఎన్‌జీఆర్ఐ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి నిపుణులను రప్పిస్తున్నారు. సొరంగం నుంచి వస్తున్న బురద నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఊటల ద్వారా ఏర్పడిన నీటిని భారీ మోటర్లతో  పంపింగ్ చేసున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఈరోజు SLBC వద్దకు చేరుకొన్నారు.

**పిటిసి, నాగర్ కర్నూల్**

---------------------

**కిషన్ రెడ్డి**

భూసేకరణ జాప్యం వల్లే హైదరాబాద్ అంబర్ పేటలోని ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ రోజు అంబర్ పేటలోని ఫ్లై ఓవర్‌ను అధికారులతో కలిసి కేంద్ర మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఫ్లై ఓవర్ నిర్మాణానికి గత బీఆర్ఎస్

ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం  సహకరించలేదన్నారు. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని  ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. అవసరమైన చోట భూసేకరణ చేసి సహకరిస్తే, పెండింగ్‌లో ఉన్న ఆరు చోట్ల ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నేషనల్ హైవే అథారిటికి అప్పగించి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు 338 కోట్ల రూపాయలు కేటాయించామని వెల్లడించారు. రేపటి నుంచి అంబర్ పేట ఫ్లైఓవర్ రాకపోకలకు అనుమతిస్తున్నట్లు చెప్పారు.

**పీటీసీ, హైదరాబాద్**

---------------------

**దామోదర రాజనర్సింహ**

మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ రోజు "మాదిగ అమరవీరుల సంస్మరణ సభ" జరుగుతోంది. హైదారాబాద్ లోని టూరిజం ప్లాజా హోటల్లో జరుగుతన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం, కాలే యాదయ్య, మోత్కుపల్లి నర్సింహ పాల్గొన్నారు.

**SANGAREDDY.  PTC**

--------------------

**ఎమ్మెల్సీ ఎలక్షన్ క్యాంపెయిన్**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం, అదే స్థానంలో ఉపాధ్యాయ నియోజకవర్గం, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం ఈ సాయంత్రంతో ముగుస్తుంది. ఈ రోజు సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. పోలింగ్ ముగిసే వరకు ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లోఉంటుంది. గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఓటర్లు నిబంధనల ప్రకారం ఓటు వేస్తేనే చెల్లుబాటు అవుతుందని, లేకపోతే తిరస్కరిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికల ప్రచార గడువు ఈ రోజుతో ముగుస్తుండటంతో బరిలో నిలిచిన ప్రధాన అభ్యర్థులు తమ జోరును పెంచారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.

**డెస్క్**

---------------------------

**ఆపరేషన్ స్మైల్**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆకాశవాణితో మాట్లాడుతూ..

**--------బైట్ ఎస్పీ----------**

**పిటిసి నిర్మల్ జిల్లా**

--------------------

**వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ రోజు నుంచి మహా శివరాత్రి వేడుకలు ప్రారంభం కానున్నాయి. శివరాత్రి సందర్భంగా ఈ రోజు నుంచి 27 వరకు అత్యంత వైభవంగా బ్రహోత్సవాలు నిర్వహించనున్నారు. సుమారు 2.39 కోట్ల రూపాయల నిధులతో అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈరోజు రాత్రి 7.30 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. రేపు రాష్ట్ర ప్రభుత్వం తరపున రవాణా శాఖ  మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఉత్సవాలకు సంబంధించిన చేసిన ఏర్పాట్లపై ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ ..

-----------**సౌండ్ బైట్**----------

అలాగే వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఉచిత టిఫిన్, భోజనం అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

-------------------------

**మహాశివరాత్రి**

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని వేములవాడ, కీసరగుట్ట, ఏడుపాయలు, కాళేశ్వరం, కొమరవెల్లి, రామప్ప, ఆలంపూర్, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం సహా మొత్తం 40 క్షేత్రాలకు సుమారుగా 3 వేల ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతోంది.

సూర్యాపేట జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం మేళ్లచెరువు శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి ఈరోజు, రేపు, ఎల్లుండి కోదాడ డిపో నుంచి 30 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ డి శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు.

ఆసిఫాబాద్ జిల్లాలోని ఈస్గాం శివ మల్లన్న ఆలయానికి 28 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నామని ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు.

**పీటీసీ, సూర్యాపేట, ఆసిఫాబాద్, డెస్క్**

-------------------------